


# వేణు నాదం

డా. నాగసూరి వేణుగోపాల్



**Venunadam** (An anthology of essays about places, persons and books published in Andhra Prabha Sunday Magazine during 2013-'14)

by **Dr. Nagasuri Venugopal**
venunagasuri@gmail.com
9440732392

© with the author

Cover page illustration : **Goli Sivaramaiah**

1000 Copies

September 2020

Digital Edition : October 2020

Price : Rs. 200

Published by :

**Nagasuri Digital,**
Smt. **Hamsavardhini Nagasuri,**
B-517, Villa Heights, Brahmanwadi,
Begumpet, **HYDERABAD - 500 016** (Telangana)

for copies :

a) **Navodaya Book House**, Opp. Metro Pillar 14,
Kachiguda Cross Roads, **HYDERABAD - 27**
Ph. 040-24652387 (Telangana)

b) G. Malyadri, **Vignana Prachuranalu,**
162, Vijayalakshmi Nagar, **NELLORE - 524 004**
Mobile : 9440503061 (A.P)

## వ్యాస సూచిక


| | | |
|---|---|---|
| 1. | బతుక్కైనా చావుకైనా అర్థం ఉండాలి | 25 |
| 2. | జ్ఞాపకాల్లో   నాన్న | 28 |
| 3. | వెరసి ఎన్ని ముద్రలు? | 32 |
| 4. | మా వూరు కొనతట్టుపల్లి | 36 |
| 5. | సుంకేసరి పూలు చూస్తే స్కూలే... | 40 |
| 6. | కొండను చూస్తే ఫిజిక్స్ గుర్తుకొస్తోంది | 44 |
| 7. | మా గోవిందరెడ్డి సారు | 48 |
| 8. | పద్యాల్లో కరెంట్ అఫైర్స్ | 51 |
| 9. | జానకిరాం సోషల్ స్టడీస్ క్లబ్ | 54 |
| 10. | నార్లగారి ‘లోకం పోకడ’ | 57 |
| 11. | పై బెర్త్ నుంచి ప్రబోధం | 60 |
| 12. | సాహిత్య అనువాదకులు దేశెట్టి కేశవరావు | 63 |
| 13. | పొత్తూరి వారి ప్రేమ | 66 |
| 14. | ‘దేవదాసు’ రాసినపుడు శరత్ బాబు వయసెంత? | 70 |
| 15. | వైవిధ్యానికి చిరునామా గోవా | 73 |
| 16. | సమరశీలి హెచ్. నరసింహయ్య | 76 |
| 17. | ప్రవహించే పాట... గుర్తొచ్చే జ్ఞాపకం | 80 |
| 18. | నవ్వుల వెల్లువ శిష్టా జగన్నాథరావు | 83 |
| 19. | అక్షర వజ్రాయుధుడు ఆవంత్స సోమసుందర్ | 86 |
| 20. | సవాలుగా మారిన మహీధర శ్రద్ధాంజలి కార్యక్రమం | 89 |
| 21. | జీనియస్ జి.వి.కృష్ణారావు | 93 |

22. నిష్కర్షమైన మాట, చిరునవ్వు వెరసి వి.ఎస్. రమాదేవి 96
23. ఎలక్ట్రానిక్ మాధ్యమాలకి మూలం ఆకాశవాణి 99
24. విజయవాడ జ్ఞాపకాలు 102
25. ఆనాటి సినీకవి సమ్మేళనం 107
26. రేడియో ప్రసార మాధ్యమంపై తొలివిశ్లేషణ 110
27. ఆకాశవాణి మూడు ఉత్సవాలు 113
28. పాతికేళ్ళ సైన్స్ దాహం తీరిన వేళ 116
29. సైన్సు, సారస్వతాల సర్దేశాయి తిరుమలరావు 120
30. కూచిమంచి వారి వాత్సల్యం 123
31. సస్నేహంగా - నండూరి రామమోహనరావు 127
32. పరకాల పట్టాభి రామారావు జ్ఞాపకాలు 131
33. పరిశోధన వైపు నడిపించిన తుమ్మల వేణుగోపాలరావు 134
34. మాలతీలత మైత్రీవనం 137
35. వెలలేని రావెల స్నేహం 140
36. ఆలోచనా స్ఫోరకమైన నరసింహారావు కుంచె 144
37. విద్వాన్ విశ్వం శతజయంతి 147
38. సి. ధర్మారావు వచనోల్లాసం 150
39. ఆకాశవాణి వరపుత్రుడు రావూరి భరద్వాజ 153
40. తొలిచూపులో మదరాసు 156
41. ఫిల్టర్ కాఫీ, సాంబార్, కోలం, కొలువు 159
42. మదరాసు కబుర్లు 152
43. చెన్నయ్ సంగీతోత్సవాలు 165
44. మేలత్తూరు భాగవత మేళ నాట్యనాటకాలు 168
45. కోతి కొమ్మచ్చి మిఠాయిపొట్లం 171

46. సంపాదకుల కథ 175

47. తేనె చిలికిన వెన్న 178

48. మెరుపు తీగ కాదు ఇంద్రధనుస్సు 181

49. జన సందోహం తెచ్చిన సందేహం 185

50. మట్టి గణపతి మాయమైపోయాడు 188

51. మాధవి, సుహాసిని అమ్మలే ! 191

52. ... హంస గమనం 195

**చిత్రమాలిక** 197

**అనుబంధం**

అ) భిన్నంగా, సృజనాత్మకంగా... – **డా॥ నాగభైరవ కోటేశ్వరరావు** 203

ఆ) ఫార్ ఫ్రం ది ప్లీజింగ్ క్రౌడ్ – **పిసపాటి శ్రీరామ్** 204

ఇ) బహుజన హితాయ... – **కొమ్మన రాధాకృష్ణ** 206

ఈ) గ్రామీణ నేపథ్యానికి సామాజిక... – **డా॥ సామల రమేష్ బాబు** 208

ఉ) సామాజిక హితుడు – **డా॥ జగద్ధాత్రి** 210

ఊ) విజ్ఞాన శాస్త్రమూ, మానవతావాదం – **డా॥ తక్కోలు మాచిరెడ్డి** 213

ఇ) సైన్సు, జర్నలిజం, సాహిత్యాల మేళవింపు – **డా. ఎమ్. ప్రగతి** 217

ఈ) మీడియాపై వ్యాఖ్యాన ఝరి – **బెందాళం కృష్ణారావు** 221

ఉ) "రచనలో కొత్తదనమే లక్ష్యం" – **చలపాకతో నాగసూరి** 225

ఊ) "మావన్నీ విజ్ఞాన విహారయాత్రలే" – **మల్లీశ్వరితో హంస** 230

ఎ) నిరంతర కర్తవ్యోన్ముఖుడు – **గీతా వెల్లంకి** 235

ఐ) నాగసూరి రచనల జాబితా 237

## బతుక్కైనా చావుకైనా

# అర్థం ఉండాలి



అమ్మ గౌరమ్మ

**కుండ బద్దలు కొట్టినట్టు మాట్లాడటం. దాపరికం లేకుండా ప్రవర్తించడం, గొప్ప కామన్ సెన్స్, మంచి ప్రెజెన్స్ ఆఫ్ మైండ్, కష్టపడి పనిచేయడం, పరుల సొమ్మును ఆశించకపోవడం - వీటన్నిటి ప్రతిరూపమే మా అమ్మ!**

జూలై 30 వస్తుందంటే - అమ్మ కనుమూసి సంవత్సరం అయిపోయిందనే బాధ! ఢిల్లీకి రాజైనా, తల్లికి కొడుకే అని తెలుగులో గొప్ప మాట ఉంది. మనం ఎంతవారమైనా, అమ్మ మాట, బాట గొప్పవి. వాటివల్లనే మనం ఘనంగా ఎదిగి వచ్చాం.

1983 వేసవికాలం నాన్నకు యూరిన్ రిటన్షన్ సమస్యతో బెంగుళూరులో పెద్ద ఆపరేషన్ జరిగింది. పొత్తికడుపు మీద పది కుట్లు పడ్డాయి. అప్పటికి నాన్న, అమ్మ ఇంకా కొనతట్టుపల్లిలోనే వుండేవారు. నా బిఎస్సీ అయిపోయింది. తర్వాతి చదువు ఏమిటో ఇంకా తేలలేదు. అలాంటి సమయంలో ఇంటికీ, ఇంటి ఆదాయానికి పెద్ద దిక్కయిన అయ్య (నాన్న) కు సర్జరీ కావడం ఊహించలేదు. బెంగుళూరులో



**అమ్మ గౌరమ్మతో**
**1991 నవంబర్**

ఆస్పత్రిలో ఉన్నంతకాలం ఆదాయం లేకపోవడమే కాదు. అదనంగా ఆపరేషన్ ఖర్చు. అప్పుడు ఎంఎస్సీ చేయాలని నాకుబలాటం. అప్పుడు "పావలా పావలానే, అర్థరూపాయి, అర్థరూపాయే... పెద్ద చదువు చదువుకుంటే పనికొస్తుంది... మా సమస్యలు మాకుంటాయి. నువ్వు తిరుపతిలోనో, అనంతపురంలోనో చదువుకో..." అంది అమ్మ.

"లేకపోతే చదివించలేదని నీవు జీవితాంతం బాధపడతావు. వెళ్ళి నీకు కోర్సులో చేరు" అని నాన్న చెప్పడం - ఇది బెంగుళూరు ఆస్పత్రిలో జరిగిన విషయం. అప్పుడు నేను ఎంఎస్సీ చదవకపోయి ఉంటే తర్వాత మరో మూడు పెద్ద డిగ్రీలు వచ్చి ఉండేవి కావు, ఆకాశవాణి ఉద్యోగం దొరికి ఉండేది కాదు! ఇలా మీతో కాలమ్ ద్వారా కబుర్లు చెప్పేవాడినో కాదో?

ఇప్పటి సమాజం ఊహించడం కష్టం కావచ్చు. కట్టుబట్టలతో మా నాన్న పది సంవత్సరాల వయసులో అనంతపురం జిల్లా కదిరి ప్రాంతం తూపల్లె నుండి అరవై కిలోమీటర్ల దూరంలో ఉండే కొనతట్టుపల్లికి తరలివచ్చారు, అన్నతో కలిసి. అలాంటి ఇంటికి కోడలుగా వచ్చింది అమ్మ. చిన్నప్పుడే చనిపోయిన అక్క విజయలక్ష్మితో కలిసి పదకొండు మంది అమ్మకు పిల్లలు. నలుగురు ఆడపిల్లలు, ఆరుగురు మగపిల్లలు. మా పల్లెలో ఐదో తరగతి వరకే చదువు. ఆరో తరగతి కావాలంటే ఐదారు కి.మీ. మించి ప్రయాణం చేయాల్సిన పరిస్థితి. అలాంటి సమయంలో అందరినీ ఎంతో కొంత చదివించేలా అమ్మ, నాన్న పడిన కష్టం వారికే తెలుసు. నేను వరుసక్రమంలో ఎనిమిది లేదా తొమ్మిది. అమ్మ దగ్గర ఐదవ తరగతి చదివేదాకానే వున్నాను. అందువల్ల అమ్మ విలువ ఏమిటో నాకు బాగా తెలుసు!

ఆ పదేళ్ళ ఆటలయినా, పాటలయినా, దెబ్బలయినా! తర్వాతంతా బాల్యాన్ని కోల్పోయిన విషాదం. అవన్నీ చెప్పుకోవాల్సిన అవసరం లేదు కానీ, అమ్మ చెప్పిన మాట అద్భుతంగా అర్థమయ్యేది. "ఇతరులు ఏదిచ్చినా తీసుకోవద్దు - అది

## మా వూరు
# కొనతట్టుపల్లి

**చింతతోపు దాటుకొని ఊరిలోకి రాగానే ఎడమవైపున మా యిల్లు వుంటుంది. ఇల్లు రాకముందే ఎంతో దూరానికి యింటి ముందుండే రాగిచెట్టు కనబడి ఇల్లు యిదే అన్నట్టు పల్కరిస్తూ వుంటుంది.**

మా ఇంటి ఎదురుగా ఎదురుగా అశ్వత్థంకట్ట. అశ్వత్థంకట్ట అంటే తెలుసుగా... రాగిచెట్టు, వేపచెట్టు మధ్యలో నాగులు రాళ్ళు, రాగిచెట్టు లెక్కలేనన్ని కొమ్మలతో ఎంతో ఎత్తుగా గంభీరంగా – అభిజాత్యానికి చిహ్నంలా వుంటుంది. పక్కనే వేపచెట్టు, రాగిచెట్టు చెంత వొదిగిపోయినట్లు దర్శనమిస్తుంది. దాదాపు ఊరంతా ఆ రెండు చెట్లకింద దాక్కోవచ్చు! చెట్లు అంతపెద్దగా వున్నాయి. పొద్దున్న, సాయంకాలం ఎంతోమంది కాలక్షేపమే కాదు, ఇంకెంతోమంది మధ్యాహ్నం నిద్రకూడా యిక్కడే సాగుతుంది.

ఈ అశ్వత్థం కట్ట మీదనే మూడోవంతుకు పై విస్తీర్ణంతో సత్రం వుంది. సత్రం అంటే ఏమీ వుండదు. చాలా పెద్దగా వుండేగది లేదా హాలు అంతే! ఇది సాధారణంగా

ఖాళీగా వుంటుంది. రాగి కాయలు తింటూనో, వేప కాయలు చప్పరిస్తూనో – చాలాసార్లు ఆ సత్రం చూశాం, చుట్టూ తిరిగాం. ఒక్కోసారి మాత్రం తోలు బొమ్మలాటోళ్ళు వచ్చారు. వారు చాలామంది, ఒక కుటుంబమో, చాలా కుటుంబాలో తెలియదు. ఎందుకంటే అంతగా కలసిపోయి వుండేవారు. వారు రెండుమూడు నెలలు ఆ సత్రంలో వున్నట్టు గుర్తు. పగలంతా ఊరిలో తిరిగేవారు. వారానికో, పక్షానికో రాత్రిపూట తోలుబొమ్మలాట ఆడేవారు. ఆట మాత్రం ఊర్లో రెడ్డోళ్ళ యింటిముందు, సావిడి (చావడి) దగ్గర. సావిడి కూడా విశాలంగా వుండేది. పెద్దహాలు వెనుక రెండు గదులు. ఒక గదిలో పీర్లు (మొహరం) దాచిపెట్టేవాళ్ళు. రెండోదానికి బీగం (తాళం) వుండేది. ముందువైపు రెండువంతులు ఖాళీగా వుండేది. ఊరిలో ఆ వైపు వారికి కాలక్షేపం సావిడి అయితే, ఈ వైపు వారికి అశ్వత్థం కట్ట. మేము ఆడుకునేది మాత్రం అశ్వత్థం కట్టే.

కిల్లేకిత్తరగాడు మా పిల్లోళ్ళందరికీ మంచి ఆకర్షణ, పిల్లోళ్ళకే కాదు ఊరందరికీ! ఊళ్ళోవాళ్ళ విషయాలు చెబుతూ తోలుబొమ్మలాట ప్రారంభమయ్యే ముందు ఈ పాత్ర వస్తుంది. ఆట తెల్లవారుజాము దాకా సాగేది. ఆంజనేయుడు, రావణాసురుడు తోలుబొమ్మలు రంగులురంగులుగా భలేగా వుండేవి. మధ్యమధ్యలో మసాలా



# పద్యాల్లో
# కరెంట్ అఫైర్స్

**మన సచివుడు - మన మిత్రము**
**మన భాంధవ వరుడు, గురుడు, మనపాలకుడున్**
**మన గాంధి, మన మహాత్ముడు**
**మన దేవుడు - నేడు లేడు - మన మధ్యమునన్**

ఈ పద్యం చదవగానే చాలామందికి బమ్మెర పోతన కంద పద్యం గుర్తుకు రావచ్చు. కానీ, ఈ పద్యం తొలిసారిగా పరిచయమైన సమయానికి ఆ విషయం నాకు తెలీదు. 1975–'76లో ఎనిమిదో తరగతి చదువుతున్నాను. బహుశా దసరా సమయం. తెలుగుమీద దృష్టి పెరిగింది. రెండు నెలల్లో భాషా దోషాల్లేకుండా తెలుగు రాయగలిగానంటే దీనికి నేపథ్యమైన పద్యం గురించి వివరించాలి.

అట్టలు, కొన్ని పేజీలు పోయిన పుస్తకం ఒకటి మా షాపులో కంటబడింది. అందులో సంవత్సరాల వారీగా రాసిన ఉగాది శుభాకాంక్షల పద్యాలు. 'ఉగాది స్వర్ణభారతి' అనేది పుస్తకం పేరు. పేజీలు లేవు కనుక రచయిత పేరు తెలియదు. అందులో 1948–'49 ఉగాది పద్యాలలో ఈ పద్యం తారసపడింది. చాలా సరళంగా




ఉంది. శ్రమ లేకుండా బోధపడింది ఈ పద్యం. ఒకరకంగా పద్యం మీద, సాహిత్యం మీద ఆసక్తి కల్గించిందని కూడా చెప్పుకోవాలి!

ఇక్కడ నా గురించి కొంత చెప్పాలి. ఏడవ తరగతికి పాలసముద్రం నుంచి హిందూపురం మారాను. డిగ్రీ చదివిన అన్నలకు ఉద్యోగాలు దొరక్కపోతే, హిందూపురంలో అంగడి (పచారీ కొట్టు) పెట్టించాడు మా అయ్య. తోడుగా ఉంటుందని అన్న, ఏదో కాస్త ఖర్చు తగ్గుతుందని నాన్న ఉమ్మడి వ్యూహంగా నా చదువు బదిలీ అయింది. హైస్కూల్ టైమ్‌కు ముందూ తర్వాతా అంగట్లో పనిచేయడం ఉండేది. అలా తారసపడింది ఈ 'ఉగాది స్వర్ణభారతి' పుస్తకం. నిజానికి ఇదొకటే కాదు, తర్వాత 'రాయలసీమ రచయితల చరిత్ర' నాలుగు సంపుటాలలో ఒకటో రెండో కూడా దొరికాయి. ఇవి కూడా కొన్ని పేజీలు పోయిన పుస్తకాలే. వీటిని చూసిన తర్వాత తెలిసింది ఈ పుస్తకాల రచయిత ఒకరే. ఆయనే కల్లూరు అహోబలరావు అని. నామీద ప్రభావం చూపిన పుస్తకాలను పరిగణించినపుడు –ఈ పుస్తకం గురించి తప్పక చెప్పుకోవాలి.

1922 నుంచి 1972 వరకు ప్రతి ఉగాదికి రాసిన పద్యాలివి. ఇది కేవలం వసంతం. చిగుళ్ళు, కోయిల, మామిడి వంటి విషయాలకే పరిమితం కాక, ఈ సంవత్సరంలో జరిగిన కీలక జాతీయ, అంతర్జాతీయ, ప్రాంతీయ సంఘటనలను సమీక్షిస్తూ ఈ పద్య రచన సాగింది. ఈ వ్యాసం రాయాలని మరలా ఆ పుస్తకాన్ని అహోబలరావు కుమారుడు రాఘవేంద్రరావుగారి నుంచి కొరియర్ లో తెప్పించుకుని చదివా. నాన్ కోపరేషన్ సమరం నుండి బంగ్లాదేశ్ అవతరణ దాకా యాభై సంవత్సరాల చరిత్రను గానం చేసిన పుస్తకంగా అట్టమీద పేర్కొన్నారు.

వర్తమాన విషయాలు పద్యంలో పొదగడం భలేగా అనిపించింది. 'శ్రీకాకుళం మొదల్ జేసి విశాఖపట్నమనంతపుర'మంటూ 1956 నవంబరు 1న రాసిన ఒక సీస పద్యంలో జిల్లాల పేర్లన్నీ పేర్కొన్నారు. వైశాల్యమాలక్ష అంటూ తర్వాతి పద్యం

## ‘దేవదాసు’ రాసినపుడు

# శరత్ బాబు వయసెంత?

**కాళీపట్నం రామారావు మాస్టారు అనగానే 1984లో తిరుపతిలో జరిగిన సంఘటన గుర్తుకొచ్చి ఎంతో సంతృప్తి కలుగుతుంది. మూడు దశాబ్దాలైనా ఆ జ్ఞాపకం తాజాగా ఉంటూ, ఎంతో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది!**

తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ఎమ్మెస్సీలో చేరే దాకా పెద్ద కళాకారులను దగ్గరగా చూసే అవకాశం దాదాపు కలుగలేదని చెప్పాలి. పుట్టపర్తిలో కొందరిని చూసినా వారు మరీ పెద్ద కళాకారులు, దూరం బాగా ఎక్కువ (భౌతిక దూరం ఒకటే కాదు సుమా)!

అలాంటి సమయంలో ‘తెనుగు పత్రిక’ సాయంకాల దినపత్రిక (అది ప్రారంభం కాకుండానే ఆగిపోయింది) కార్యాలయంలో కాళీపట్నం వారిని అనుకోకుండా కలిశాం. అప్పటికి వారు ‘కథావేదిక’ అని వివిన మూర్తి, డాక్టర్ వివేకానంద మూర్తి గారితో కలిసి నెలనెలా పత్రికల కథలు చదివి మెరుగైన కథలు మూడో నాలుగో నిర్ణయించి పత్రికల్లో ఉత్తరాలుగా ప్రకటించేవారు. సుమారు రెండు సంవత్సరాలు నేను కూడా పలు పత్రికల్లో కథలు చదివి ఈ నిర్ణయాలతో పోల్చుకునేవాడిని. చాలాసార్లు

ఎంపిక తృప్తికరంగా ఉండేది. కొన్నిసార్లు ఆయా పత్రికలు దొరకక కొన్ని కథలు చదవనివి వుండేవి.

తిరుపతిలో అలా కలిసిన సందర్భంలో కాళీపట్నం రామారావు "మీరేం రాస్తున్నారు, రాశారు"ని గౌరవంగా, వినమ్రంగా అడిగారు. ఆయన తాంబూలం వేసుకోవడం వింతగా అనిపించింది అప్పుడు. అంతవరకు ఏదో గ్రామస్థులు మాత్రమే వక్కాకు వేసుకుంటారని, ప్రత్యేక సందర్భాల్లో కిళ్ళీ వేసుకుంటారనే అభిప్రాయం నాకు ఉండేది. మాస్టారి ప్రశ్నకు "నేను రాసిందేమిటి? నా వయసెంత?" అనే అర్థం వచ్చేలా వినయంగా ఏదో చెప్పబోయాను. వారు వారించి "అది సరికాదు, దేవదాసు రాసినపుడు శరత్‌బాబు వయసెంత? ప్రతిభకూ, వయసుకు సంబంధం లేదు" అని ఎంతో కన్విన్సింగా చెప్పి, "తక్షణమే తప్పకుండా ప్రయత్నించండి" అన్నారు. ఇది చిన్నమాటే కావచ్చు. వారు అలవోకగా చెప్పి ఉండవచ్చు. కానీ ఆ మాటలు నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపాయి. ధైర్యాన్నిచ్చాయి. అందుకే ఇప్పటికీ గుర్తు తెచ్చుకుంటున్నాను.

విజయవాడ ఆకాశవాణిలో పని చేస్తున్నప్పుడు కాళీపట్నంగారు ఒకసారి విజయవాడ వచ్చారు. రేడియో కోసం రికార్డింగ్ చేద్దామంటే ఒప్పుకోలేదు. కానీ కథానిలయం కోసం తరచు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతూనే ఉన్నాయి. విజయవాడలో ఆకాశవాణి ద్వారా చేసిన 'శతవసంత సాహితీ మంజీరాలు' ప్రయత్నం వారికెంతగానో నచ్చింది. విశాఖపట్నంలో పనిచేస్తున్నప్పుడు ఓ కార్యక్రమం కోసం శ్రీకాకుళం వెళ్ళాం.



కథానిలయంలో 2006లో నాగసూరి, కె. రామచంద్రమూర్తి, కారా గార్లు

## సమరశీలి
# హొసూరు నరసింహయ్య

**బెంగుళూరు నుండి వెలువడే 'డెక్కన్ హెరాల్డ్' సైన్స్ విషయాలను చక్కగా ప్రచురించే పత్రిక. ఇటీవల డెక్కన్ హెరాల్డ్ వెబ్ సైట్ చూస్తుండగా ఆసక్తి కలిగించే విషయం కనబడి చదివా!**

బెంగుళూరులో మరో విశ్వవిద్యాలయం కొత్తగా వెలుస్తోందనీ, దానికి డాక్టర్ హెచ్. నరసింహయ్య పేరు పెట్టాలని కొందరు కోరుకుంటున్నారనేది వార్తాంశం.

హెచ్.ఎన్.గా పిలువబడే హొసూరు నరసింహయ్య హిందూపురం సమీపంలో ఉండే గౌరీబిదనూరు దగ్గరుండే హొసూరుకు చెందినవారు, రాజకీయపటంలో అది కర్నాటక గ్రామమైనా, వారి మాతృభాష తెలుగు. నాతో ఆయన తెలుగులోనే మాట్లాడారు. మూడు, నాలుగు సందర్భాలలో నరసింహయ్య నాకు బాగా పరిచయమైన పేరు! నేను హైస్కూలు చదివే రోజుల్లో 'బ్లిట్జ్' పత్రికలో (ఇపుడు ఆగిపోయింది. అప్పట్లో చాలా సంచలనాత్మక రాజకీయ వారపత్రిక, తెలుగు దినపత్రికల జిల్లా ఎడిషన్ సైజులో వెలువడేది) కొన్ని వారాలపాటు సాగిన వార్తలలో ఆయన కేంద్ర బిందువు. సత్యసాయి మహిమలను సైన్స్ పరంగా పరీక్ష చేయాలనే నేపథ్యానికి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Venunadam**

* * *